


వివరాలు మెయిన్‌లో

**పూర్తి స్థాయిలో రూ . 2లక్షల రుణమాఫీ చేయాలి**


# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

మంగళవారం | 29 అక్టోబరు, 2024 | పేజీలు : 6


# పేలుతున్న టపాసుల ధరలు





**దీపావళి టపాసుల ధరలు పేలుతున్నాయి. వ్యాపారులు కుమ్మక్కై అమాంతం ధరలు పెంచి అమ్మకాలు జరుపుతూ ప్రజలను దోచుకుంటున్నారు. టపాసులకు నిర్ధిష్టమైన ధరలు లేకపోవడంతో వ్యాపారులు ఇష్టానుసారంగా ధరలు పెంచి అమ్మకాలు జరుపుతున్నారు. ఏ వస్తువు అయినా అమ్మకాలు జరిపితే వ్యాపారులు పది నుండి 25 శాతం లాభాలు తీసుకుంటారన్నది అందరికి తెలిసిందే. కానీ టపాసుల వ్యాపారులు మాత్రం అసలు ధరకన్నా 75శాతం పెంచి సొమ్ము చేసుకుంటున్నారు.**

## వ్యాపారుల కుమ్మక్కు అనుమతి లేని అమ్మకాలు పట్టించుకోని సంబంధిత అధికారులు

**ప్రజాపక్షం/సూర్యాపేట ప్రతినిధి:** టపాసుల ధరలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయి. వీటి ధరలు సహజంగానే పెరుగుతున్నాయా... లేదా వ్యాపారులు పెంచి అమ్ముతున్నారా... అన్నది ప్రజలకు మాత్రం అంతుపట్టడం లేదు. వేలాది రూపాయలు వెచ్చించి టపాసులను కొనుగోలు చేసిన అనుకున్నవన్ని రావడం లేదని ప్రజలు వాపోతున్నారు. టపాసుల విక్రయానికి నిర్ధిష్టమైన ధరలు లేకపోవడంతో వ్యాపారులు తమ ఇష్టానుసారంగా ధరలు పెంచి అమ్ముతున్నారన్నది స్పష్టమవుతుంది. కేవలం దీపావళి, కార్తీకపౌర్ణమితో పెళ్లిలు, పుట్టిన రోజు వేడుకలు, అంతిమయాత్రలకు మాత్రమే టపాసులను ప్రజలు పెల్చడం జరుగుతుంది. మిగతా రోజుల్లో వీటి అమ్మకాలు ఉండకపోవడంతో వ్యాపారులు సీజనల్ అమ్మకాల పేరుతో కుమ్మక్కై ధరలను మూడింతలు పెంచి అమ్మకాలు జరుపుతున్నారు. దీపావళి సందర్భంగా జిల్లాలోని సూర్యాపేట, కోదాడ, హుజూర్ నగర్, నేరేడుచర్ల, తిరుమలగిరి మున్సిపాలిటిల పరిధిలో టపాసులు అమ్మకాలు జరిపే వ్యాపారులు ప్రభుత్వ నిబంధనలను ఉల్లంగిస్తూ అమ్మకాలు చేసి సొమ్ము చేసుకుంటున్నారు. వ్యాపారులు అమ్మకాల కోసం రెవెన్యూ, మున్సిపల్, అగ్నిమాపక, పోలీస్ శాఖల నుండి విధిగా అనుమతులు తీసుకొని అందుకు అనుగుణంగా జనావాసల మధ్య కాకుండా వారు సూచించిన ప్రదేశాల్లో ప్రత్యేకంగా దుకాణాలు ఏర్పాటు చేసి అమ్మకాలు జరపాల్సి ఉంది. టపాసుల వ్యాపారులు ఆయా పార్టీల రాజకీయ నాయకుల అండదండలతో ఏలాంటి అనుమతులు లేకుండానే టపాసుల అమ్మకాలు జోరుగా చేస్తున్నారు. సూర్యాపేట మున్సిపాటిలిలో దాదాపు 40, కోదాడలో 25, హుజూర్ నగర్‌లో 15, నేరేచర్లలో 10, తిరుమలగిరిలో 10 దుకాణాలను ఏర్పాటు చేసేందుకు వ్యాపారులు అనుమతుల కోసం సంబంధిత అధికారులకు దరఖాస్తులు చేసుకున్నారు. దీనిని పరిశీలిస్తే టపాసుల అమ్మకాలు జరిపే వారు వందల్లో ఉన్నా కేవలం ఐదు మున్సిపాలిటీల పరిధిలో మొత్తం 100కు మించి అనుమతుల కోసం దరఖాస్తులు చేసుకోవడం గమనార్హం. అధికారుల నుండి కొంత మంది అనుమతులు తీసుకున్న అగ్నిమాపక నిబంధనలు మాత్రం పాటించిన దాఖలాలు ఉండవు. అనుమతుల కోసం ప్రభుత్వానికి కొంత రుసుమునే చెల్లిస్తున్నా వ్యాపారులు అధికారులకు మాత్రం వేలాది రూపాయలు ముట్టజెప్పి తమ అక్రమ వ్యాపారాన్ని మూడు పువ్వులు... ఆరు కాయలుగా సాగిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైన ఉన్నతాధికారులు స్పందించి టపాసుల వ్యాపారుల దోపిడికి అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.

## నిర్దేశించిన లక్ష్యాలను నూరు శాతం పూర్తి చేయాలి



**ప్రజాపక్షం/నల్లగొండ :** ప్రభుత్వం వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాల కింద ఆయా శాఖలకు నిర్దేశించిన లక్ష్యాలను నూటికి నూరు శాతం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ్ రెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ వివిధ అంశాలపై జిల్లా అధికారులతో సమీక్షిస్తూ జిల్లా అధికారులు మండల ప్రత్యేక అధికారులుగా మండలాలలో ధాన్యం కొనుగోలు, పత్తి కోనుగోళ్ళను వేగవంతం చేయాలన్నారు. ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉంచవద్దని ఒకవేళ ఎక్కడైనా ఇబ్బందులు ఉన్నట్లయితే తన దృష్టికి తీసుకు రావాలని తెలిపారు. మహిళా శక్తి, ఉపాధి హామీ, ఆయిల్ ఫామ్ తోటల పెంపకం వంటి వాటిపట్ల ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. ఎప్పటి ఫైళ్ల అప్పుడే పరిష్కరించాలని, ఏ దశలోనూ జాప్యం చేయవద్దని, ఫైళ్ల పరిష్కారంలో పారదర్శకత ఉండాలని చెప్పారు.దరఖాస్తుల పరిష్కారాన్ని దరఖాస్తుదారులకు స్పష్టంగా తెలియజేయాలని అన్నారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి,మైనార్టీ సంచార జాతుల సామాజిక, రాజకీయ, ఆర్థిక విశ్లేషణలో భాగంగా బిసి కమిషన్ బృందం నవంబర్ 4న బిసి కమిషన్ జిల్లాకు రానుందని తెలిపారు. తిరుమలగిరి సాగర్‌లో చేపట్టిన భూ సమస్యల పరిష్కార ప్రత్యేక ప్రాజెక్టు కింద ఇదివరకే నిర్దేశించిన లక్ష్యం ప్రకారం సర్వే, రికార్డుల పనులు పూర్తి చేయాలని ఆయన పునరుద్ఘాటించారు. ప్రజావాణి లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచంద్ర ,డిఆర్డిఓ శేఖర్ రెడ్డి ,స్పెషల్ కలెక్టర్ నటరాజ్, జిల్లా అధికారులున్నారు.

## సబ్ జైలు రిమాండ్ ఖైదీ ఆస్పత్రి నుంచి పరార్



**ప్రజాపక్షం/భువనగిరిరూరల్:** భువనగిరి సబ్ జైలు రిమాండ్ ఖైదీ ఏరియా ఆసుపత్రి నుంచి పరారైన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే ఈనెల 22న రిమాండ్లో ఖైదీని జైలు సిబ్బంది వైద్య పరీక్షల నిమిత్తం సమీప ప్రభుత్వాసుపత్రికి బైక్ పై తీసుకువెళ్లారు. ఈ క్రమంలోనే పోలీసుల కళ్లుగప్పి ఖైదీ అక్కడి నుంచి సైలెంట్గా పరార్ అయ్యాడు. అయితే, విషయం ఎక్కడా బయటకు పొక్కకుండా పోలీసులు జాగ్రత్తలు పాటించారు. అనంతరం రిమాండ్ ఖైదీని తిరిగి పట్టుకుని గుట్టుచప్పుడు కాకుండా భువనగిరి సబ్ జైలుకు తరలించారు. ఈ క్రమంలో పోలీసుల అజాగ్రత్తపై పట్టణ ప్రజలు పెదవి విరుస్తున్నారు. ఆసుపత్రికి తీసుకెళ్లిన ఖైదీపై నిరంతరం నిఘా పెట్టాల్సిన సిబ్బంది అసలు ఏం చేస్తున్నారని మండిపడుతున్నారు.

## ధాన్యం దిగుమతికి ప్రభుత్వ గోదాములు ఏర్పాటు

**ప్రజాపక్షం/నల్లగొండ:** కొనుగోలు చేసిన ధాన్యాన్ని దిగుమతి చేసేందుకు జిల్లాలోని అన్ని ప్రభుత్వ గోదాములను ఏర్పాటు చేయడం జరిగిందని డిసిఎస్ఓ వి. వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం డిఎం హరీష్‌తో కలిసి నల్లగొండలోని ఎస్‌డబ్ల్యుసి గోడౌన్‌ను సందర్శించారు.ఈ సందర్భంగా డిసిఎస్ఓ మాట్లాడుతూ నల్లగొండలోనే ఎస్‌డబ్ల్యుసి గోదాంలో ధాన్యం దిగుమతి త్వరగా అయ్యేటట్లు చూడాలని గోదాం మేనేజర్‌కు సూచనలు చేశారు. జిల్లాలో ఇప్పటివరకు 325 సెంటర్లకు గాను 325 సెంట్రల్ వరి ధాన్యం కొనుగోలు కొరకు ఓపెన్ చేయడం జరిగిందని సన్న వరి ధాన్యం కొనుగోలు కొరకు ప్రత్యేకంగా 82 సెంటర్లు ఓపెన్ చేసినట్లు ఆయన తెలిపారు. సన్నధాన్యం కోసినటువంటి రైతులందరూ కూడా ఈ 82 సెంటర్లలో సన్నధాన్యమును పోసుకునుటకు వీలు కల్పించినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా జిల్లాలోని అన్ని పిపిసి సెంటర్ వాళ్ళు దొడ్డు ధాన్యమును పచ్చ దారంతో కుట్టాలని సన్నధాన్యం కొనుగోలు చేసిన గన్ని బ్యాగులు తిరగేసి ఎర్ర దారంతో కుట్టాలని సూచనలు చేశారు. ఇప్పటివరకు 4572 ఎంటిఎస్ వరి ధాన్యం కొనుగోళ్లు చేపట్టినట్లు వెల్లడించారు. ఓపెన్ చేసిన అన్ని పిపిసి సెంటర్లో కొనుగోలు వెంటనే చేయాలని ప్యాడి నాన్స్ ప్రకారంగా ఉన్నటువంటి వరి ధాన్యమును వెంటనే కొనుగోలు చేయ్యాలని కొనుగోలు చేయని పక్షంలో వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటా మని కేంద్రం ఇంచార్జీలకు ఆదేశాలు జారీ చేశారు.





## రోటరీ క్లబ్ బెంచీలు ఏర్పాటు

**ప్రజాపక్షం/అడ్డగూడూరు:** రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి ఆధ్వర్యంలో డా.పద్మజా సంతాన సాఫల్య కేంద్రం, హబ్సిగూడ హైదరాబాద్ సౌజన్యంతో యాదాద్రి భువనగిరి జిల్లా, అడ్డ గూడూరు మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అడ్డగూడూరు ఆవరణలో ప్రజల సౌకర్యార్థం కొరకు 6 సిమెంట్ బెంచెస్‌ని వేయించడమైనది. గడ్డం జ్ఞాన ప్రకాష్ రెడ్డి మాజి అధ్యక్షులు,కరిపే నర్సింగ్ రావు అధ్యక్షులు, కూచిపట్ల సత్యనారాయణ రెడ్డి కార్యదర్శితో పాటు మెడికల్ ఆఫీసర్ డాక్టర్.ప్రవీణ్ కుమార్, నర్సయ్య(ల్యాబ్ టెక్నీషియన్) , హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## బాణసంచా దుకాణాలను శివారు ప్రాంతాలకు తరలించాలి

**ప్రజాపక్షం/చిట్యాల:** నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటి కేంద్రంలో నిర్వహిస్తున్న బాణాసంచా దుకాణాలను పట్టణ శివారులోకి తరలించాలని తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకులు కూనూరు సంజయ్‌దాస్ పోలీస్, అగ్నిమాపక నిరోధ అధికారులను ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిభందనల ప్రకారం బాణ సంచా దుకాణాలను జనావాసాలకు దూరంగా నిర్వహించాల్సి ఉండగా పట్టణ కేంద్రంలో అనుమతులు ఒక దగ్గర తీసుకుని మరొక ప్రాంతంలో వ్యాపారులు అమ్మకాలు కొనసాగిస్తున్నారని ఆయన ఆరోపించారు. పట్టణ నడిబొడ్డున, రోడ్డు వెంట బాణాసంచా దుకాణాలు ఏర్పాటు చేస్తే ఏదైనా ప్రమాదం వాటిల్లితే ప్రాణ నష్టం జరిగే ప్రమాదం ఉందని, కాబట్టి వెంటనే వాటిని పట్టణ శివారులోకి తరలించాలని సంజయ్ దాస్ డిమాండ్ చేశారు.

## బోడ సునిల్‌కు సర్దార్ వల్లభాయ్ పటేల్ అవార్డు



**ప్రజాపక్షం/ శాలిగౌరారం:** శాలిగౌరారం మండల పరిధిలోని అడ్లూరు గ్రామానికి చెందిన బోడ సునీల్ మాదిగకు సర్దార్ వల్లభాయ్ పటేల్ జాతీయ స్థాయి స్ఫూర్తి అవార్డును అందుకున్నారు. సోమవారం హైదారాబాద్ చిక్కడపల్లి కళా నాట్య వేదిక తాగరాయ గానస ఆడిటోరియంలో హోప్ స్వచ్ఛంద సేవాసమితి సింధు ఆర్ట్స్ అకాడమీ వారు సర్దార్ వల్లభాయ్ పటేల్ 149వ జయంతి సందర్భంగా బోడ సునీల్ ను ఎంపిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేంద్ర సాహిత్య అకాడమీ సలహా మండలి సభ్యులు, తెలంగాణ రాష్ట్ర రచయితల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## తిరుమలగిరి (సాగర్) ఎస్ఐగా వీరశేఖర్



**ప్రజాపక్షం/ తిరుమలగిరి సాగర్:** తిరుమలగిరి సాగర్ పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐగా కె. వీరశేఖర్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన నల్లగొండ విఆర్ నుండి ఎస్ఐగా విధులు నిర్వహించి తిరుమలగిరి సాగర్‌కు బదిలీ అయ్యారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఎస్ఐ శీను నాయక్ సిఐగా ప్రమోషన్ తీసుకొని నల్లగొండ ఎస్‌బికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా బాధ్యతలు స్వీకరిస్తూ ఎస్ఐ వీర శేఖర్ మాట్లాడుతూ మండలంలోని శాంతి భద్రతలు పరిరక్షించడానికి కృషి చేస్తానన్నారు.

# నిత్యావసర వస్తువుల అధిక ధరను తగ్గించాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్:** దేశ వ్యాప్తంగా రోజు రోజుకు పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలను తగ్గించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి డిమాండ్ చేశారు. సిపిఎం కేంద్ర కమిటీ పిలువు మేరకు నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యవసర వస్తువుల ధరలను నియంత్రించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయన్నారు. కేంద్రంలో బిజెపి అచ్చేదిన్ పేరుతో అధికారంలో వచ్చి 11 సంవత్సరాలు కావస్తున్న నేటికి సామాన్య ప్రజలకు అచ్చేదిన్ రాలేదన్నారు. దేశ సంపదను మాత్రం పెద్ద కార్పొరేట్ శక్తులకు కట్టపెడుతున్నారని విమర్శించారు. ప్రభుత్వ ఆహార భద్రత సంస్థల్లో మూలుగుతున్న బియ్యం, గోదుమలు తదితర నిత్యవసర వస్తువులను పేదలకు ఉచితంగా పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. కేరళ సిపిఎం ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా అందిస్తున్నట్లుగా 14 రకాల నిత్యవసర వస్తువులను దేశ వ్యాప్తంగా అందించాలన్నారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, పారేపల్లి శేఖర్ రావు, వెంకటేశ్వర్ రావు, మట్టిపల్లి సైదులు, పాండు, కోట గోపి, ఏకలక్ష్మి , నరసింహరావు, శ్రీకాంత్, వెంకన్న, రవి, సైదమ్మ పాల్గొన్నారు.

## ఓర్వలేక బిఆర్ఎస్ నేతలు విషం కక్కుతున్నారు




**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మూసీ నది ప్రక్షాళన కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయాన్ని స్వాగతిస్తూ మద్దతు తెలుపుతూ చేపట్టిన ప్రజా చైతన్య యాత్రకు వస్తున్న అశేష ప్రజల స్పందన చూసి బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఓర్వలేక ఉనికి కాపాడుకోవాలని వ్యతిరేక ప్రచారం చేస్తూ విషం కక్కుతున్న ఆ పార్టీ ముఖ్య నాయకుల వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాక మలేష్ యాదవ్ తిప్పికొట్టారు. పట్టణ కేంద్రంలోని టూరిజం హాల్లో సోమవారం ఆయన విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. పార్టీ ఉపాధ్యక్షులు కాసుల అంజయ్య గౌడ్, చింతల శ్రీశైలం, జిల్లా సెక్రెటరీ ఉప్పునూతల వెంకటేష్ యాదవ్, రాష్ట్ర సమాచార హక్కు చట్టం అధ్యక్షుడు ఏర్పుల శ్రీనివాస్, జిల్లా ఓబీసీ కోఆర్డినేటర్ చేగూరి ప్రభాకర్, మండల ప్రధాన కార్యదర్శి బోదాసు ఈదయ్య, మండల నాయకులు చిలుకల సంతోష్ యాదవ్, ఇట్ట మోని మహేష్ యాదవ్ ఉన్నారు.

## యుద్ధభేరి సభను విజయవంతం చేయండి



**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్:** నవంబర్ 3న జరిగే మాల ఉద్యోగుల యుద్ధభేరిని విజయవంతం చేయాలని ఎస్‌సి వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా చైర్మన్ గోలి సైదులు పిలుపునిచ్చారు. సోమవారం నల్లగొండ జిల్లా చందనపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఎస్‌సి వర్గీకరణకు వ్యతిరేకంగా జిల్లా ఎస్‌సి వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో నవంబర్ 3న నల్లగొండ పట్టణంలోని స్థానిక ఎన్ఆర్ఎస్ గార్డెన్‌లో నిర్వహించే మాల, మాల ఉద్యోగుల యుద్ధభేరి సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా గోలి సైదులు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఆగస్టు 1న సుప్రీంకోర్టు ఇచ్చిన ఎస్‌సి వర్గీకరణ తీర్పుకు వ్యతిరేకంగా మాలలు మాల ఉద్యోగులు పోరాటాలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. అనంతరం గ్రామ నూతన కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ కన్వీనర్ గా కాశీ మల్ల విజయ్, కో కన్వీనర్లుగా గంగుల యాదగిరి, రేకల రాజేష్, తెల్గమల్ల అనిల్ కుమార్, సంద సాయి తదితరులను నియమించారు. ఈ సమావేశంలో ఎస్‌సి వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా కో కన్వీనర్ రువ్వ యాదగిరి, తెలుగమల్ల శీను, రేకల కొండయ్య, పెరమళ్ళ చంద్రయ్య, నీరుడు కొండయ్య, తెలగమల పుల్లయ్య, కాశి రాము, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు సెలవులు



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** గత మే నెలలో జరిగిన పార్లమెంట్ సాధారణ ఎన్నికల్లో విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు సంపాదిత సెలవులు,ఈఎల్ఎస్ మంజూరు చేయాలని మైనారిటీ ఉద్యోగుల సంక్షేమ సంఘం జాతీయ కౌన్సిల్ సభ్యులు షేక్ చంద్ పాషా ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం ఆ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా పాలనలో జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డికి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి సెలవుల్లో పనిచేసిన ఉపాధ్యాయులకు ప్రభుత్వం నిబంధనల ప్రకారం గా సంపాదిత సెలవులు వస్తాయని చాలామంది ఉపాధ్యాయులు ఈ నాలుగు నెలల కాలంలో రిటైర్ అయ్యారని వారందరూ సంపాదితో సెలవుల కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా మే నెలలో జరిగిన ఎన్నికల్లో విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు ఎన్నికల విధులు నిర్వహించిన వారికి రెండు రోజుల్లో సమస్యను పరిష్కరించి ఈఎల్ఎస్ మంజూరుకు ఉత్తర్వులు జారీ చేస్తానని జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా సమన్వయకర్త ఎండి షాహిన్ తయ్యబ్, జిల్లా అధ్యక్ష,కార్యదర్శిలు యం.ఎ.గఫూర్, యం.డి.ముబీన్, హుస్సమ్‌ఉద్దీన్,బియాబాని తదితరులున్నారు.



## కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా

**ప్రజాపక్షం/భువనగిరి:** తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం పిలుపుమేరకు యాదాద్రి భువనగిరి జిల్లా రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొల్లూరు రాజయ్య మాట్లాడుతూ రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి అనేక రకాల కొరివిలు పెట్టి సాంకేతిక కారణాలతో 50 శాతం మంది రైతులకు రుణమాఫీ చేసి చేతులు దులుపుకున్న ప్రభుత్వం రూ.2 లక్షల పైన గల రుణమాఫీని ఎలాంటి షరతులు లేకుండా మాఫీ చేయాలని కోరారు. అలాగే రైతు భరోసాను రైతులకు వర్తింపజేసి రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఐకెపి సెంటర్ల ద్వారా కొనుగోలు చేయాలని దళారు వ్యవస్థను అరికట్టాలని రాజయ్య డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎలగందుల అంజయ్య, జక్క దయాకర్ రెడ్డి, రైతులు గుంటుపల్లి సత్తయ్య, తెడ్డు ఆంజనేయులు, ఎర్ర యాదయ్య, గణేష్, యుద్ధంరెడ్డి బోదాసు స్వామి, రవికృష్ణ, దొండ ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## హామీలు అమలు చేయాలి



**ప్రజాపక్షం/వలిగొండ :** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటాలు చేసి ఆర్థికంగా నష్టపోయిన ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ మలిదశ ఉద్యమకారులు సంగిశెట్టి క్రిస్టఫర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వలిగొండ మండల కేంద్రంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జార్ఖండ్ రాష్ట్రంలో అమలు చేసినట్లుగానే మన రాష్ట్రంలో కూడా ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఉద్యమకారుల లక్ష్యం సంక్షేమ బోర్డే అని వారన్నారు. ఉద్యమకాలకు ఇచ్చిన రూ.25 వేల పెన్షన్ 250 గజాల ఇంటి స్థలం ఇచ్చి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు జేరుపోతుల కరుణాకర్, ఈతప మల్లేశం, ఎదురుగట్ల రాములు, గంగ దారి సత్తయ్య, పబ్బు లక్ష్మయ్య, మంటి లింగయ్య, మంటి శంకర్, జోగు యాదయ్య, బోయ మహేష్, రుద్రవరం గణేష్ తదితరులు పాల్గొన్నారు

## పెండింగ్ పిఆర్‌సి విడుదల చేయాలి

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి:** పెండింగ్‌లో ఉన్నటువంటి ఉపాధ్యాయుల పిఆర్సీ, డిఏ, మెడికల్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని కోరుతూ సోమవారం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టిపియూఎస్) ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శ్యాంసుందర్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తపస్ జిల్లా ఉపాధ్యక్షుడు కట్టేబోయిన శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ నవంబర్ 23న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద టిపియూస్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో చేపట్టనున్న ధర్మాగ్రహ దీక్ష నిరసనలో ఉపాధ్యాయులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తపస్ కొండమల్లేపల్లి శాఖ అధ్యక్షులు కొమిరే సైదులు, ప్రధాన కార్యదర్శి బద్దెల అంజయ్య, మందడి శ్రీకాంత్‌రెడ్డి, తోట్ల పరమేష్ తదితరులు పాల్గొన్నారు.



## దరఖాస్తుల ఆహ్వానం

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్:** 2024/2025 విద్యా సంవత్సరానికి జిల్లాలోని ప్రైవేట్ పారామెడికల్ కళాశాలల్లో డిప్లమా కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా వైద్యాధికారి డాక్టర్ కోటాచలం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన అభ్యర్థుల నుండి హెల్త్ అసిస్టెంట్(మగ), ల్యాబ్ టెక్నిషియన్, అప్తమలోజి, అనస్తీషియా, ఇమేజింగ్ టెక్నిషియన్, రేడియోగ్రాఫి, ఈనేజి టెక్నిషియన్, స్టెరిలైజేషన్ టెక్నిషియన్, డయాలసిస్, ఆప్టోమెట్రిక్ కోర్సుల్లో ఈనెల 30తేదీలోపు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని కోరారు. పూర్తి వివరాలకు 9441771386, 8367369686ను సంప్రదించాలన్నారు.

## బుచ్చయ్య మృతి బాధాకరం



**ప్రజాపక్షం/అనంతగిరి:** బిఆర్ఎస్ నాయకులు తంగేళ్ల బుచ్చయ్య మృతి బాధకరమని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నల్ల భూపాల్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని చనుపల్లి గ్రామానికి చెందిన తంగేళ్ల బుచ్చయ్య అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతి చెందాడు. ఆయన మృతదేహన్ని బిఆర్ఎస్ నాయకులు సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ బుచ్చయ్య మృతి బిఆర్ఎస్ పార్టీకి తీరనిలోటన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరమార్శించి ప్రగాడ సానుభూతి తెలిపారు. ఆయన వెంట ధనవంత్‌రెడ్డి, గరిడేపల్లి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**ప్రజాపక్షం/కోదాడ:** కెఆర్ఆర్ డిగ్రీ కళాశాలలో 1981/84 బ్యాచ్‌లో బికాం చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం హైద్రాబాద్‌లో సోమవారం ఆనంద ఉత్సవాల మద్య ఘనంగా జరుపుకున్నారు. నాలుగు దశాబ్దాల అనంతరం జరుపుకున్న ఈ సమ్మేళనంలో అప్పటి జ్ఞాపకాలను గుర్తుచేసుకుని అప్యాయంగా పలకరించుకుంటూ కుటుంబ యోగక్షేమాలను ఒకరినొకరు అడిగి తెలుసుకున్నారు. ఆనాడు ఆంగ్లం బోధించిన మేరి కుట్టి మేడంను శాలువా పూల మాలలతో ఘనంగా సత్కరించారు. ఈ వేడుకల్లో పూర్వ విద్యార్థులు సూర్యప్రకాశ్, బిఆర్ఎస్ వేణుగోపాలశర్మ, చింతలపాటి సైదిరెడ్డి, రాజేంద్రప్రసాద్, పద్మ, జయశ్రీ, అశోక్, మధు, రమేష్ పాల్గొన్నారు.

## నిత్యావసర సరుకులు పంపిణీ

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలోని టాకారోడ్డు లోగల పేద సిక్కులకు హౌస్ ఆఫ్ ప్రేయర్ ప్రార్థన బృందం వారు నిత్యావసర సరుకులను అందచేశారు. ధీరావత్ కాళ్యినాయక్ వర్థంతి సందర్భంగా ఫెయిత్ బంజారా ఆశ్రమ నిర్వాహకులు, సామాజికవేత్త ధీరావత్ హన్యానాయక్ పేదలకు బియ్యం, ఉప్పు, పప్పు, అన్నదానం చేశారు. రమాబాయి, జానకిరాములు, సైదా, పూల్‌సింగ్, జీవన్‌సింగ్, అర్జున్‌సింగ్, తారాసింగ్, లక్ష్మీ కౌర్, లీలాకౌర్, చిన్నారులు పాల్గొన్నారు.




## పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం



**ప్రజాపక్షం/కోదాడ:** ప్రజల కోసం ప్రాణాలు అర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని కోదాడ పట్టణ సిఐ రాము అన్నారు. పోలీసు అమరవీరుల వారోత్సవాల సందర్భంగా సోమవారం కోదాడ పట్టణంలోని బాయ్స్ హైస్కూల్ నందు మహేంద్రయూత్ అధ్యక్షులు లాజర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సైబర్ నేరాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా సిఐ రాము మాట్లాడుతూ ప్రజల ప్రాణాలను కాపాడుతూ సమాజం ప్రశాంతంగా నిద్రిస్తుంటే పోలీసులు తెల్లవారులు మేల్కొని ఉంటారని తెలిపారు. అమరులైన పోలీసులకు నివాళులర్పించారు. నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు మార్కేండేయ, అధ్యక్షులు లాజర్, వివిధ పార్టీల నాయకులు షేక్ నయీమ్, పంది తిరపయ్య, షరీఫ్, నజీర్, కర్ల సుందర్‌బాబు, అలీమ్, రాహుల్, వేణు, గణేష్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిసి ఉపాధ్యాయులకు స్థానం లేదా?



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** జరగనున్న నల్లగొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అన్ని ఉపాధ్యాయ సంఘాల అగ్రవర్ణాల అభ్యర్థులనే నియమించడాన్ని ఖండిస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. సోమవారం ఆయన స్తానికంగా మాట్లాడుతూ అసమానతలు లేని సమాజం కోసం పనిచేయాల్సిన ఉపాధ్యాయ సంఘాలు ఒకే వర్గానికి జై కొట్టడం బాధాకరమన్నారు. ఆయా సంఘాల్లో 80శాతం బడుగు, బలహీనవర్గాలకు చెందిన ఉపాధ్యాయులు ఉండగా ఎవరికి టికెట్ కేటాయించకుండా తమ వారినే ప్రకటించుకోవడం సంఘాల నియంతృత్వానికి నిదర్శనమన్నారు. తమ సంఘం సామాజిక దృక్పదంతో పనిచేస్తాయని చెప్పుకునే సంఘాలు వరుసగా అగ్రవర్ణాలకే అవకాశం ఇవ్వడం ఉపాధ్యాయ లోకాన్ని మోసం చేయడమేనన్నారు. ఇప్పటికే పీఆర్‌టీయూ అభ్యర్థిగా పింగళి శ్రీపాల్ రెడ్డి, యుటీఎఫ్ నుంచి నర్సిరెడ్డి, టీపీఆర్‌టీయూ నుంచి హర్షవర్ధన్‌రెడ్డిని ప్రకటించి వారి ఆధిపత్య వైఖరి బట్టబయలు అయిందన్నారు. బడుగు బలహీన వర్గాలకు చెందిన ఉపాధ్యాయులు బయటకు వచ్చి బీసీ అభ్యర్థిని పోటీల్లో నిలిపి ప్రధాన ఉపాధ్యాయ సంఘాలకు తగిన బుద్ధి చెప్పాలని అన్నారు.

## తగ్గుముఖం పట్టిన డయేరియా



**ప్రజాపక్షం/చింతలపాలెం:** మండల కేంద్రంతో పాటు మల్లారెడ్డిగూడెంలో డయేరియా తగ్గుముఖం పట్టినట్లు జిల్లా వైద్యాధికారి డాక్టర్ కోటాచలం తెలిపారు. సోమవారం మండల కేంద్రం, మల్లారెడ్డి గూడెంలో గత కొద్ది రోజులుగా నిర్వహిస్తున్న ప్రత్యేక వైద్య శిబిరాలను పరిశీలించారు. శిబిరాల్లో అందుబాటులో ఉన్న మందులను తనిఖీ చేసి అత్యవసర మందులను ఉన్నాయా లేవా అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. నీళ్ల విరోచనాలతో బాధపడుతున్న బాధితులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్యసేవలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డయేరియాతో బాధపడుతున్న వారి సంఖ్య తగ్గడంతో పాటు కొత్త కేసులు నమోదు కావడం లేదని తెలిపారు. పూర్తి స్థాయిలో కేసులు తగ్గే వరకు వైద్య శిబిరాలను నిర్వహిస్తామని, ప్రజలకు వైద్య సిబ్బంది ఎప్పుడు అందుబాటులో ఉంటారని తెలిపారు. అనంతరం హుజూర్‌నగర్ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించి డయాలసిస్ చికిత్స పొందుతున్న వారిని చికిత్స మందులు అందుతున్న విధానంను ఆరోగ్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ నజియా తబస్సు, డాక్టర్ శ్రీశైలం, సతీష్, ఆశ కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## తక్కువ ధరలకు అమ్మి మోసపోవద్దు

### ఆలేర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి



**ప్రజాపక్షం/మోటకొండూర్:** రైతులు పండించిన వరి ధాన్యం చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, దళారులకు తక్కువ ధరలకు అమ్మి మోసపోవద్దని ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి, డిఆర్‌డిఎ పిడి నాగిరెడ్డిలు అన్నారు. వారు సోమవారం మోటకొండూర్ మండలంలోని కాటేపల్లి, దిలావర్ పూర్, ఇక్కుర్తి, చామాపూర్, కదిరేని గూడెం గ్రామాలలో ఐకెపి సెంటర్ల ద్వారా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతులందరికి గిట్టుబాటు ధర కల్పించాలనే ఉద్దేశ్యంతో దొడ్డు రకం ఏ గ్రేడ్ ధాన్యంకు రూ.2320, సాధారణ రకం (కామన్) గ్రేడ్‌కు రూ.2300, సన్నరకం ధాన్యంకు అదనంగా రూ.500 బోనస్‌గా మద్దతుగా ధరను ప్రకటించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదార్ గౌడ్, డైరెక్టర్ తండ పాండురంగం, ఆత్మకూర్ పిఎసిఎస్ వైస్ చైర్మన్ గందమళ్ళ జాహంగీర్, తహసిల్దార్ శాంతిలాల్, ఎంపిడిఓ ఇందిర, ఎపిఎం జి.సత్యనారాయణ, ఎంపిఒ చంద్రశఖర్, ఆర్ఐ వెంకటరామారావు, సిసిలు మల్లేశం పాల్గొన్నారు.



## కళారత్న జాతీయ అవార్డు

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** కళారత్న జాతీయ అవార్డు 2024 సంవత్సరానికి గాను పట్టణానికి చెందిన సూక్ష్మ చేతి రాత కళాకారిణి గుంటూరు గేయవర్షిణి అందుకున్నారు. ఈనెల 27న హైద్రాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన బహుజన సాహిత్య అకాడమి 8వ తెలంగాణ రాష్ట్ర కాన్ఫరెన్స్‌లో బహుజన సాహిత్య అకాడమి జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ చేతులమీదుగా గేయవర్షిణి అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా నల్లా రాధాకృష్ణ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సాహిత్యాన్ని ముందుకు తీసుకెళ్లడం కోసం బహుజన సాహిత్య అకాడమి ప్రతి ఏటా ప్రజా ఉద్యమకారులకు, సంఘ సేవకులకు, కవులకు, రచయితలకు, స్వచ్ఛంద సంస్థలకు అవార్డును అందచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎంఎం.గౌతం, మౌనశ్రీమల్లిక్, వెంకమ్మ, ఫణికుమార్‌లు హాజరయ్యారు.

## ఒకే పోలీస్‌శాఖ విధానం


**ప్రజాపక్షం/మునగాల:** నిబద్ధతకు మారుపేరుగా నిలుస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థలు అన్ని వర్గాల ప్రజలకు రక్షణ కల్పిస్తూ ఆదర్శప్రాయంగా నిలిచే పోలీస్‌శాఖ వ్యవస్థలో పోలీసుల హక్కులను కాపాడాల్సిన బాధ్యతను ప్రస్తుత ప్రజా ప్రభుత్వం తీసుకోవాలని సామాజిక ఉద్యమకారుడు వేమూరి సత్యనారాయణ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత వారం రోజులుగా ప్రత్యేక పోలీస్ బెటాలియన్లకు చెందిన పోలీసుల కుటుంబ సభ్యులు వారి న్యాయమైన డిమాండ్లను పరిశీలించాలని పిల్ల పాపలతో నిరసనలు తెలిపడం విచారకరమన్నారు.

## టిడిపి సభ్యత్వాల నమోదు

**ప్రజాపక్షం/మునగాల:** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో తెలుగుదేశం పార్టీ సభ్యత్వాల నమోదు, పాత సభ్యత్వాల పునరుద్దరణ ఈనెల 27వ తేదీ నుండి ప్రారంభమైందని, రాష్ట్ర పార్టీ కార్యాలయాల్లో నమోదు ప్రక్రియ ప్రారంభించినట్లు తెలుగుదేశం పార్టీ మాజీ మండల అధ్యక్షులు నాదెళ్ల గోపాలరావు సోమవారం పిలుపునిచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లో ఇంటింటికి తిరిగి పార్టీ సభ్యత్వాలను నమోదు చేసి విజయవంతం చేయాలని కోరారు. ఈ సభ్యత్వ నమోదు 2024 నుండి 2026 వరకు కాల వ్యవధిలో ఉంటుందని, ఈ రెండు సంవత్సరాల కాల వ్యవధిలో చనిపోయిన వ్యక్తికి ఐదు లక్షల వరకు జీవిత భీమా వర్తిస్తుందని, సభ్యత్వ రుసుం 100 రూపాయలు ఉంటుందని కావున ఈ అవకాశాన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## గండిని వెంటనే పూడ్చివేయాలి

**ప్రజాపక్షం/మునగాల:** నాగార్జునసాగర్ ఎడమ కాలువకు పడిన గండిని వెంటనే ఎన్ఎస్‌పి అధికారులు పూడ్చివేయాలని మునగాల, బరాఖత్‌గూడెం, కృష్ణానగర్ గ్రామాల రైతులు కోరారు. సోమవారం కొంతమంది రైతులు గండి పడిన ప్రదేశాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నెలలో కురిసిన వర్షాలకు పెద్ద ఎత్తున వరద పోటేత్తడంతో పంటపొలాల నుండి వచ్చిన వరద ఎటు పోలేక ఏకంగా కాలువలోకి రావడంతో కట్టకు పెద్ద ఎత్తున గండి పడింది. దీంతో ఆటుగా వెళ్లే రైతులు పొలాలకు వెళ్లాలంటే చుట్టూ తిరిగి రావాల్సి వస్తుందని అన్నారు. మునగాల గ్రామానికి చెందిన రైతులు కృష్ణానగర్ వెళ్లి అక్కడ నుండి కాలువ కట్టకు వెళ్లాల్సి వస్తుందని పలువురు రైతులు వాపోతున్నారు. గండి పడినప్రదేశాన్ని పూడ్చితే మాకు రాకపోకలకు వీలుగా ఉంటుందని అన్నారు. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం స్పందించి ఎన్ఎస్‌పి అధికారులతో మాట్లాడి గండి పడిన ప్రాంతాన్ని పూడ్చి రాకపోకలకు ఇబ్బంది లేకుండా చూడాలని ఆయా గ్రామాల రైతులు కోరుతున్నారు.





## నల్గొండ జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ డివిజన్ స్థాయి సమావేశం

**ప్రజాపక్షం/దేవరకొండ :** దేవరకొండ పట్టణంలోని పిపిఆర్ ఫంక్షన్ హాల్‌లో డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన నల్గొండ జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ డివిజన్ స్థాయి సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, మునిసిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, నల్గొండ పార్లమెంట్ కో ఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మార్కెట్ కమిటి చైర్మన్ నాయిని జమున, అలివేలు, పిఎసిఎస్ చైర్మన్ డా. వేణుధర్‌రెడ్డి, నర్సింహా రెడ్డి, శ్రీనివాస్‌రావు, నాగార్జున్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మృతిచెందిన ప్రెస్ ఫోటోగ్రాఫర్ నాగయ్య కుటుంబానికి మిర్యాలగూడ నియోజకవర్గ జర్నలిస్టులు రూ.1,24,300, రైస్ మిల్లర్స్ సహకారంతో రెండు క్వింటాళ్ల బియ్యాన్ని అందచేశారు. నాగయ్య కుటుంబానికి ఆర్థిక భరోసా అందించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. జర్నలిస్టుల ప్రతినిధులు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు సీనియర్ జర్నలిస్టులు హమీద్, నాగన్న, పుప్పాల యాదగిరి, అస్లాం, అయూబ్, నాజీమొద్దీన్, అశోక్, వెంకన్న, నరేందర్‌రెడ్డి, మందా సైదులు, లక్ష్మణ్, యాదగిరి, మట్టయ్య, రమేష్, బాలాజీ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి స్థలాల కోసం తహసీల్దార్‌కు వినతి

**ప్రజాపక్షం/ నిడమనూరు:** మండల పరిధి సూరేపల్లి గ్రామంలో గతంలో లబ్ధిదారులను ఎంపిక చేసి పట్టాలు అందజేసిన లబ్ధిదారులందరికీ వెంటనే ఇంటి స్థలాలు పంపిణీ చేయాలని కోరుతూ సోమవారం నిడమనూరు తాసిల్దార్ జంగాల కృష్ణయ్యకు గ్రామస్తులు సిపిఎం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు కొండేటి శ్రీను మాట్లాడుతూ 25 సంవత్సరాల క్రితం లబ్ధిదారుల వాటా ధనంతో గ్రామంలో ఇంటి స్థలాల కోసం భూమిని కొనుగోలు చేసి లబ్ధిదారులకు పట్టాలను కూడా అందజేయడం జరిగిందని, ప్రభుత్వం ఇకనైనా సూరేపల్లి గ్రామంలో లబ్ధిదారులకు ఇంటి స్థలాలు పంపిణీ చేయాలని ఆయన కోరారు. వినతి పత్రం అందజేసినవారిలో నాయకులు కందుకూరి కోటేష్, జానపాటి మల్లయ్య, కొండేటి సైదయ్య, మేకల వెంకటేశ్వర్లు, మండే వెంకటేశ్వర్లు, అయ్యప్ప, వెంకటమ్మ, మంగమ్మ, శ్రీను, కొండల్ తదితరులున్నారు.



## లక్ష్యంతో సాంకేతికతను వినియోగించుకోవాలి



**ప్రజాపక్షం/మోతె:** పోలీసులు లక్ష్యంతో పని చేసి సాంకేతికతను వినియోగించుకోవాలని జిల్లా ఎస్‌పి సన్ ప్రీత్ సింగ్ అన్నారు. సోమవారం మండల పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి స్టేషన్ రికార్డులు, పోలీస్ పరేడ్, సిబ్బంది టర్న్ ఔట్, సిబ్బంది కిట్టును పరిశీలించి కేసుల్లో ఉన్న వాహనాలను తనిఖీ చేశారు. మండలంలో తరచుగా నమోదు అవుతున్న నేరాలు, ఫిర్యాదుల తీరుతెన్నులు, కేసుల స్థితిగతులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యమైన వేగవంతమైన దర్యాప్తు చేసి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని, ప్రణాళికతో ముందుకు సాగాలని సూచించారు. కేసులు పెండింగ్ లేకుండా పౌరులకు వేగవంతంగా పోలీసుల సేవలు అందించాలన్నారు. గ్రామాల్లో అసాంఘిక కార్యక్రమాలు, బెట్టింగ్‌లు, జూదం లాంటివి లేకుండా, సమస్యాత్మకమైన ప్రాంతాల్లో తరచు సంచరిస్తూ ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట కోదాడ డిఎస్‌పి శ్రీధర్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్ స్పెక్టర్ వీరరాఘవులు, మునగాల సిఐ రామకృష్ణారెడ్డి, ఎస్ఐ యాదవేందర్ రెడ్డి, సిబ్బంది ఉన్నారు

## పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దుతాం



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** రాష్ట్ర నీటిపారుదల,పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దుతామని మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చనరవి అన్నారు.సోమవారం పట్టణంలోని లింగగిరి రోడ్డులో డిఎంఎఫ్‌టి నిధుల ద్వారా మంజూరైన పైపులైన్ నిర్మాణ పనులకు పలువురు కాంగ్రెస్ నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటి పరిధిలోని ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా తమ పాలకవర్గం పనిచేస్తుందన్నారు. మంత్రి ఉత్తమ్ సహకారంతో పట్టణాన్ని మరింత అభివృద్ధి చేస్తామన్నారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తన్నీరు మల్లిఖార్జున్, కౌన్సిలర్లు అమరబోయిన సతీష్, వీర్లపాటి భాస్కర్, కారింగుల వెంకటేశ్వర్లు, వెలిదండ వీరారెడ్డి, కుంట సైదులు, జక్కుల మల్లయ్య, వల్లపుదాసు కృష్ణ, సైదామేస్త్రీ, బంటు సైదులు, కుక్కడపు మహేష్, ఉద్దండు, కోడి ఉపేందర్, దగ్గుపాటి బాబురావు, క్రాంతి, వీరబాబు పాల్గొన్నారు.

## గ్రామ క్రీడా ప్రాంగణాన్ని కబ్జాకు యత్నిస్తున్నవారిపై చర్యలు తీసుకోవాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** గ్రామీణ క్రీడా ప్రాంగణాన్ని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకోని కబ్జాకు యత్నిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని అల్వాల్‌పాడు గ్రామ మాజీ సర్పంచ్ చెవుల రామయ్య, గ్రామస్తులు గుడిపాటి మల్లయ్య, చిన్న మట్టయ్యలు కోరారు. సోమవారం గ్రీవెన్స్‌డే సందర్భంగా గ్రామస్థులతో కలిసి వారు సబ్ కలెక్టర్ అమిత్‌నారాయణ్‌కు వినతిపత్రం అందచేసి మాట్లాడారు. త్రిపురారం మండలం అల్వాల్‌పాడు గ్రామపంచాయతీ పరిధిలోని సర్వే నెం.271లో గల సుమారు 20 గుంటల గ్రామకంఠం భూమిని గత 40 ఏండ్లుగా గ్రామ శ్మశాన వాటికకు ఉపయోగిస్తున్నట్లు తెలిపారు. ఆ భూమి పరిధిలో ప్రైమరీ స్కూల్, గంగాభవాని దేవాలయం ఉన్నందున గతంలో ఆర్డీవో, తహసీల్దార్ల అనుమతితో గ్రామ శివారు తుంగపాడు వాగుకు ఆనుకోని ఉన్న స్థలంలోకి శ్మశాన వాటికను తరలించి గ్రామకంఠం పాత శ్మశానవాటిక స్థలంలో విద్యార్థులకు, యువకులకు ఉపయోగపడే విధంగా క్రీడా మైదానం ఏర్పాటు చేసి ట్రాక్టర్లతో మట్టిపోసి చదును చేయడం జరిగిందన్నారు. అదే సర్వే నెంబర్‌లో 1నుంచి10గుంటల వ్యవసాయ భూమి కలిగిన రైతు ఫోర్జరీతో 1 నుంచి 30గుంటలుగా మార్చుకోని అదనంగా మరో 15గుంటలను కలుపుకోని కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నాడని ఆరోపించారు. ఇటీవల క్రీడా మైదానాన్ని ట్రాక్టర్‌తో దున్నడానికి ప్రయత్నిస్తే గ్రామస్తులు అడ్డుకోవడం జరిగిందన్నారు. సర్వేయర్‌ను కూడా అడ్డుకోని కబ్జాకు యత్నిస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకోని గ్రామకంఠం భూమిని కాపాడాలని కోరగా సబ్ కలెక్టర్ తక్షణమే చర్యలు తీసుకోవాలని డిఎల్‌పిఓను ఆదేశించారు. కార్యక్రమంలో గ్రామస్తులు రావుల కోటయ్య, చంద్రయ్య, పెద్ద వెంకన్న, రమావత్ సైదా, ఇస్లావత్ హోతీరాం, రావుల సైదమ్మ, బొల్లిగొర్ల సైదులు పాల్గొన్నారు.

## హామీల అమలులో కాంగ్రెస్ విఫలం




**ప్రజాపక్షం/ నిడమనూరు:** ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో పూర్తిగా విఫలమైందని సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి ఆరోపించారు. సోమవారం నిడమనూరు మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మండల కమిటీ సమీక్ష సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. చట్టసభల్లో కమ్యూనిస్టుల ప్రాతినిధ్యం లేకపోవడంతో అధికారంలోకి వచ్చేందుకు ఉచిత హామీలను ఇష్టానుసారంగా ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమవుతున్నాయని ఆయన విమర్శించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలుపరచుకునేందుకు కమ్యూనిస్టులు ప్రజా ఉద్యమాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిన్నపాక లక్ష్మీనారాయణ, కొండేటి శ్రీను, కందుకూరి కోటేష్, మల్లికంట చంద్రశేఖర్,సోమయ్య కొండేటి సామంతు బాల నారాయణ, కేశవులు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి చెక్కు పంపిణీ



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** మున్సిపాలిటి పరిధిలోని 18వ వార్డుకు చెందిన జి.నికితకు సిఎం సహాయనిధి పథకం ద్వారా మంజూరైన రూ.53వేల చెక్కును పలువురు కాంగ్రెస్ నాయకులు అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తన్నీరు మల్లిఖార్జునరావు, జక్కుల మల్లయ్య, ఎం.డి అజీజ్‌పాషా, సమ్మెట సబ్బరాజు, కోడి ఉపేందర్,నవీన్, జయరాం, సతీష్‌చారి పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందచేత



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్ :** మండలంలోని వేపలసింగారం గ్రామానికి చెందిన షేక్ సైదాబీ అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థికంగా ఇబ్బంది పడుతుండగా బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో సోమవారం రూ.10వేల ఆర్థిక సహాయాన్ని అందచేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు పల్లె నాగిరెడ్డి, అన్నెం శిరీషకొండారెడ్డి, రెక్కలశంభిరెడ్డి, సొరెడ్డి భాస్కర్ రెడ్డి, నందిరెడ్డి సైదిరెడ్డి, నాగిరెడ్డి జోజిరెడ్డి, కర్ల ఓబులేర్డి, రామ్మోహన్‌రెడ్డి, సామల బ్రహ్మారెడ్డి, కర్నాటి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

## మహాసమ్మేళనాన్ని విజయవంతం చేయాలి



**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** ధర్మసమాజ్ పార్టీ ఆవిర్భవించి సంవత్సరం పూర్తయిన సందర్భంగా నవంబర్ 3వ తేదీన హైదరాబాద్‌లోని ఆదిభట్లలో నిర్వహిస్తున్న మహా సమ్మేళనాన్ని పార్టీ అభిమానులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ధర్మ సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఆవిరెండ్ల జ్యోతి పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలో మహా సమ్మేళనానికి సంబంధించిన కరపత్రాన్ని ఆమె పార్టీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో కొండమీది శ్రీనివాస్, సూరపల్లి సైదులు, భాస్కర్, ఆవిరెండ్ల నాగేంద్రబాబు, పల్లె పంగ నర్సయ్య పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వరస్వామి కల్యాణం



**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** పట్టణంలోని విద్యానగర్ కాలనీలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవాన్ని సోమవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు పాల్వాయి శ్రీనివాస్, పాల్వాయి రమేష్ దంపతులు పీటల మీద కూర్చుని కళ్యాణాన్ని జరిపించారు.ఆలయ అర్చకులు ఇరువంటి శ్రీనివాస్‌శాస్త్రి బృందం స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించి వేదమంత్రాలు, మంగళవాయిద్యాలతో కన్నుల పండుగగా కళ్యాణాన్ని జరిపించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కళ్యాణాన్ని తిలకించారు. కళ్యాణోత్సవంలో భాగంగా భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.

## క్రిబ్‌కో ఆర్‌జిబి మెంబర్‌గా నరేందర్



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** స్థానిక పిఎసిఎస్ చైర్మన్ జక్కుల నరేందర్‌యాదవ్ వరంగల్ నియోజకవర్గ క్రిబ్‌కో ఆర్‌జిబి మెంబర్‌గా సోమవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నరేందర్‌యాదవ్ ఎన్నికల పట్ల పిఎసిఎస్ పాలకవర్గం, పట్టణ కాంగ్రెస్ నాయకులు అభినందనలు తెలిపారు.



## ఘనంగా వీడ్కోలు

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** మండలంలోని శివారెడ్డి గూడెంలో ఏఎన్ఎంగా 12 సంవత్సరాలుగా విధులు నిర్వర్తించి బదిలీపై వెళుతున్న ఉద్యోగి ఎస్.వరలక్ష్మి కి డిసిసి ఉపాధ్యక్షులు సామ మధుసూదన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు వారి సేవలను కొనియాడుతూ శాలువాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపకంను బహుకరించారు. ఈ మహిళా ఉద్యోగి సూపర్వైజర్‌గా ప్రమోషన్ పొంది నారాయణపురం మండలానికి బదిలీ అయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, జిల్లా నాయకులు ఉప్పునూతల వెంకటేష్ యాదవ్, రాష్ట్ర సమాచార హక్కు చట్టం అధ్యక్షులు ఏర్పుల శ్రీనివాస్, మండల నాయకులు చిలకల సంతోష్ యాదవ్, ఎన్ఎస్ యు ఐ మండల అధ్యక్షులు నారి మహేష్, చిలుకల శివ యాదవ్, వైద్య సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రస్ట్ ఆర్థికసాయం



**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** మండలంలోని వెంకంభావి తండాకు చెందిన పానుగోతు గోవర్ధన్(34) గత తొమ్మిది సంవత్సరాల క్రితం కొబ్బరికాయ చెట్టు పైనుండి పడి మంచానికే పరిమితం కావడం జరిగింది. గుత్తా వెంకట్ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, డైరీ ఛైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి విషయాన్ని తెలుసుకుని వెంటనే గోవర్ధన్ కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గుత్తా యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు, గుదే లింగస్వామి, చిలివేరు రమేష్, బర్ల వెంకటేష్, రాములు పాల్గొన్నారు.

## నూతన న్యాయమూర్తికి స్వాగతం

**ప్రజాపక్షం/ రామన్నపేట:** రామన్నపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్.శిరీషను బార్ అసోసియేషన్ పుష్పగుచ్ఛంతో ఘనంగా స్వాగతించారు. అనంతరం న్యాయమూర్తి శిరీష మాట్లాడుతూ బార్ అండ్ బెంచ్ సహకారంతో కోర్టును సవ్యంగా నడిపిద్దామని కేసులను త్వరగా డిస్పోజల్ చేద్దామన్నారు. రామన్నపేటలో కూడా బార్ సమన్వయంతో ముందుకు సాగుదామన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎంఏ.మాజిద్, కార్యదర్శి కేమ రామదాసు, సీనియర్ న్యాయవాదులు కంపాటి యాదగిరి, నరేందర్, ప్రభాకర్, లింగయ్య, సత్తయ్య, మామిడి వెంకట్‌రెడ్డి, శ్రవణ్‌కుమార్, డేవిడ్, జగతయ్య, శ్రీశైలం, బాలరాజు, దినేష్, స్వామి, రమేష్, అజీజ్ తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా అదనపు కలెక్టర్, భువనగిరి ఆర్‌డిఓలు బదిలీ



**ప్రజాపక్షం/భువనగిరి :** రెవెన్యూ ప్రక్షాళనలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్ బెన్ షాలోమన్, భువనగిరి ఆర్డీవో అమరెందర్‌లు బదిలీ అయ్యారు. నూతన అదనపు కలెక్టర్‌గా జి.వీరారెడ్డి, భువనగిరి ఆర్డీవోగా క్రిష్ణా రెడ్డిలను నియమిస్తూ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్ బెన్ షాలోమన్‌ను నారాయణపేట జిల్లా అదనపు కలెక్టర్‌గా, భువనగిరి ఆర్డీవోగా పని చేస్తున్న అమరెందర్‌ను నల్లగొండ జిల్లా డిఆర్ఓగా బదిలీ చేయగా హెచ్ఎండిఏ రాష్ట్ర కార్యాలయంలో ఈ స్టేట్ ఆఫీసర్‌గా డిప్ బేసిక్‌లో విధులు నిర్వహిస్తున్న వీరారెడ్డిను యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్‌గా, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో ఉమెన్ చైల్డ్ వెల్ఫేర్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న క్రాష్ణారెడ్డిలను భువనగిరి ఆర్డీవోగా నియమించారు. రాష్ట్రంలో భారీ సంఖ్యలో ప్రభుత్వం బదిలీలు చేపట్టడంతో యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్, ఆర్డీవోలు బదిలీ అయ్యారు. కాగ బదిలీ పై వస్తున్న వీరారెడ్డి గతంలో యాదాద్రి భువనగిరి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా విధులు నిర్వహించారు. జిల్లాలో చాలా రోజులు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వహించారు. స్థానికంగా గుర్తింపు ఉన్న అదనపు కలెక్టర్ వీరారెడ్డి రెవెన్యూ విభాగంలో మళ్లీ అదనపు కలెక్టర్‌గా బదిలీ పై వస్తున్నారు.

## భవిష్యత్ కమ్యూనిస్టులదే : జూలకంటి



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** పెట్టుబడిదారి ఇజం పతనమై భవిష్యత్ కమ్యూనిస్టులకే ఉంటుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించి సిపిఎం పార్టీ జిల్లా మహాసభ ఆహ్వాన సంఘం సన్నాహక సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలో వచ్చిన నాటి నుండి నేటి వరకు దేశవ్యాప్తంగా అన్ని రకాల నిత్యవసర వస్తువుల ధరలు రోజు రోజుకు పెరుగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మూసీ బాధితులకు ప్రత్యామ్నాయ ఏర్పాటు చేసిన తరువాతనే ప్రక్షళన చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. రైతులకు రెండు పంటలకు రైతుభరోసా ఇచ్చి ఏలాంటి షరతులు లేకుండా రూ. 2లక్షల రుణమాఫీ చేయాలన్నారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి, జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి, నాయకులు వెంకటేశ్వరరావు, యాదగిరిరావు, శేఖర్ రావు, మట్టిపల్లి సైదులు, నాగరపు పాండు, కోట గోపి, ఏకలక్ష్మి పాల్గొన్నారు.

## ఏజెంట్ల కమీషన్ తగ్గింపును రద్దు చేయాలి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** ఎల్ఐసిలో నూతనంగా ప్రవేశపెట్టిన ఏజెంట్ల కమీషన్ తగ్గింపును రద్దు చేయాలని ఎల్ఐసి ఏజెంట్ల సమాఖ్య జాతీయ కౌన్సిల్ సభ్యులు కట్టా వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం ఎల్ఐసి టు బ్రాంచ్ వద్ద ఏజెంట్లు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో అగ్రగామి భీమా సంస్థగా మారిన ఎల్ఐసిలో ఏజెంట్ల కమీషన్ తగ్గించే చర్యలను చేపట్టడం దారుణమన్నారు. ఎల్ఐసి ఎదుగుదలకు ఏజెంట్లే పిల్లర్‌లాంటి వారని చెప్తున్నా యజమాన్యం సంస్థ ఆవిర్భావం నుండి పొందుతున్న ప్రతి ప్రయోజనాలే తప్పా నేటి వరకు ఒక రూపాయి కూడా అదనంగా కమీషన్ పెంచకుండా మోసం చేస్తూ వస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ కార్యవర్గ సభ్యులు జి.సత్యనారాయణ, డివిజనల్ ఉపాధ్యక్షులు వై.జానకి రెడ్డి, బి.మునిధర్‌రావు, బి.బిక్షమయ్య, కె.సూర్యనారాయణ, బ్రాంచ్ అధ్యక్షులు జి.వెంకట్ గౌడ్, కార్యదర్శి వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ తదితరులున్నారు.

## చేనేత వ్యాపారులకు ఎంటర్‌ప్రెన్యూర్షిప్ అవేర్నెస్ ప్రోగ్రామ్



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** పోచంపల్లి మున్సిపాలిటీ కేంద్రంలో పద్మశాలి యువజన సంఘం సౌజన్యంతో ఏంయస్ఏంఈ హైదరాబాద్ ఆధ్వర్యంలో సోమవారం ఎంటర్‌ప్రెన్యూర్షిప్ అవేర్నెస్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి చేనేత కార్మికులకు వ్యాపారులకు అనుబంధ సంఘాల నాయకులకు ఈ కామర్స్, చేనేత ఎగుమతుల గురుంచి ఏంయస్ఏం ఈ సబ్సిడీ స్కీమ్ హాండ్లూమ్ డిపార్ట్మెంట్ స్కీమ్‌ల పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఏంయస్ఏంఈ అసిస్టెంట్ డైరెక్టర్ ఎన్.సుమతీ, నల్లగొండ డివిజన్ పోస్టాఫీసు సూపరింటెండెంట్ కే.రఘునాథ స్వామి,హెడ్ తెలంగాణ చాప్టర్ పెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఎక్సపోర్ట్ అర్గనైజేశన్ కులకర్ణి, డిప్యూటీ డైరెక్టర్, కామర్స్ ఎక్సపోర్ట్ తెలంగాణ ప్రభుత్వం సుధీర్, పాల్ జనరల్ మేనేజర్ జిల్లా ఇండస్ట్రీస్ సెంటర్ యాదాద్రి పి.రవీందర్, హాండ్లూమ్ అండ్ టెక్స్‌టైల్ డివో శ్రీనివాస్ లు పాల్గొని ఇక్కత్ వ్యాపారులకు చేనేత మాస్టర్ వివర్స్‌కి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోచంపల్లి కో అపరేటీవ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్ టై అండ్ డై అసోసియేషన్ అధ్యక్షులు భారత లవ కుమార్, చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు అంకం పాండు, మెరుగు శశికళ మాజీ చేనేత కార్మిక సంఘం పద్మశాలి యువజన సంఘం గౌరవ సలహాదారులు సూరె పల్లి రమేష్ పాల్గొన్నారు.

## రైతు సంక్షేమ కమిషన్ దేశానికి ఆదర్శం



**ప్రజాపక్షం/తుంగతుర్తి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన రైతు సంక్షేమ కమిషన్ దేశానికి ఆదర్శంగా నిలిచిందని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్ అన్నారు. సోమవారం మండలంలోని గుమ్మడవెల్లి గ్రామంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతు సంక్షేమ కమిషన్ రైతుల శ్రేయస్సు కోసమేనని చెప్పారు. దీని ద్వారా రైతుల సంక్షేమానికి పూర్తి విధివిధానాలు రూపొందించడం జరుగుతుందన్నారు. రైతుల సంక్షేమానికి తన వంతు కృషి శక్తి వంచన లేకుండా చేస్తానన్నారు.

## నర్సిరెడ్డిని మరోసారి గెలిపించండి



**ప్రజాపక్షం/ రామన్నపేట:** ప్రభుత్వ విద్యారంగాన్ని సంస్కరించడంలో కీలకంగా ఉన్న, ప్రశ్నించే గొంతుక అలుగుబెల్లి నర్సిరెడ్డిని ఎమ్మెల్సీగా మరోసారి గెలిపించాలని టీఎస్‌యుటీఎఫ్ జిల్లా కార్యదర్శులు దొడ్డి స్వామి, కంచి రవి కుమార్‌లు కోరారు. సోమవారం మండలంలోని ఆయా ఉన్నత పాఠశాలల్లో, జూనియర్, డిగ్రీ, జనంపల్లి రెసిడెన్షియల్ కళాశాలల్లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్సీ దరఖాస్తు ఫారాలు అందచేయడంతో పాటు ఆన్‌లైన్ దరఖాస్తులను పూర్తి చేస్తున్నామన్నారు. పాత పెన్షన్ విదానాన్ని అమలు చేయాలని అన్నారు. కార్యక్రమంలో సిలివేరు అనిల్‌కుమార్, మంకాల కుమారస్వామి, మట్టారెడ్డి, త్రివేణి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన భవన్‌కు స్థలం కేటాయించాలి



**ప్రజాపక్షం/తుంగతుర్తి:** మండల కేంద్రంలో గిరిజన భవన్ నిర్మాణం కోసం స్థలం కేటాయించాలని కోరుతూ సోమవారం గిరిజన సంక్షేమ సంఘం నాయకులు తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ యాకూబ్ నాయక్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హాయాంలో గిరిజనుల ఆరాధ్యదైవమైన శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ భవనం నిర్మాణంకు నిధులు మంజూరు అయినట్లు తెలిపారు. దాని నిర్మాణం కోసం స్థలం కేటాయించి టెండర్ ప్రక్రీయ పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాన్‌సింగ్, బిచ్చ నాయక్, రవి నాయక్ పాల్గొన్నారు.

## గోవుల తరలింపును అడ్డుకున్న పోలీసులు



**ప్రజాపక్షం/తుంగతుర్తి:** ఏలాంటి అనుమతులు లేకుండా డిసిఎం వాహనంలో అక్రమంగా గోవులను గోశాలకు తరలిస్తుండగా తుంగతుర్తి ఎస్ఐ క్రాంతి కుమార్ సోమవారం పట్టుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 365 జాతీయ రహదారిపై రోజువారి కార్యక్రమంలో భాగంగా పెట్రోలిన్ నిర్వహిస్తుండగా ఓ డిసిఎం వాహనంలో 30 కోడేదూడలు, 16 ఆవు దూడలు ఉండగా వాటిని స్వాధీనం చేసుకున్నారు. వాహన డ్రైవర్‌ను అదుపులో తీసుకోని విచారణ చేయగా రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మండలం మేడిగడ్డ తండాకు చెందిన వద్త్య కుమార్ అనే వ్యక్తి కృష్ణజిల్లా హనుమాన్‌నగర్ సంతలో ఈ పశువులను ఏలాంటి అనుమతులు లేకుండా కొనుగోలు చేసి హైద్రాబాద్‌కు తరలిస్తున్నట్లు ఒప్పుకున్నట్లు తెలిపారు. యజమానితో పాటు వాహన డ్రైవర్‌పై కేసు నమోదు చేసి ఆవులను, కోడేలను గోశాలకు తరలించినట్లు తెలిపారు.

## కొనుగోలు కేంద్రం ప్రారంభం

**ప్రజాపక్షం/మోటకొండూరు:** ఆలేరు పిఏసిఎస్ పరిదిలోని అమ్మనబోలులో ఆలేరు సింగిల్ విండో చైర్మన్ మొగులగాని మల్లేశం, డైరెక్టర్ బీస కృష్ణంరాజుల ఆధ్వర్యంలో వరి దాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఇక్కుర్తి డైరెక్టర్ దడిగే అంజయ్య, సొసైటీ సెక్రటరీ ఇందూరి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.



## గ్రంథాలయ విస్తరణకు కృషి

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్:** జిల్లాలో గ్రంథాలయాల విస్తరణకు కృషి చేస్తానని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు అన్నారు. ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఆయన సోమవారం జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాల అభివృద్ధికి అవసరమైన నిధులను సమకూర్చాలని కోరారు.

## మంత్రి పొంగులేటికి జన్మదిన శుభాకాంక్షలు



**ప్రజాపక్షం/ రామన్నపేట:** రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి జన్మదిన సందర్భంగా రామన్నపేట కాంగ్రెస్ నాయకుడు గంగుల వెంకట్‌రాజిరెడ్డి, మాజీ ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్‌రెడ్డిలు కలిసి హైదరాబాద్‌లో కలిసి పుష్పగుచ్చం అందించి శాలువాతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వారి వెంట మాజీ సర్పంచ్ నర్సిరెడ్డి, గోదాసు పృధ్వీరాజ్‌లు ఉన్నారు.

## మునిసిపల్ కమిషనర్‌గా వై. సుదర్శన్



**ప్రజాపక్షం/దేవరకొండ :** దేవరకొండ మునిసిపల్ కమిషనర్‌గా వై. సుదర్శన్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. సిబ్బంది నూతన కమిషనర్‌కు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నూతన కమిషనర్ సుదర్శన్ మాట్లాడుతూ ప్రభుత్వం మునిసిపాలిటీల అభివృద్ధికి ఎంతో ప్రాధాన్యత ఇస్తున్న తరుణంలో దేవరకొండ మునిసిపాలిటి అభివృద్ధికి కృషి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య మహాసభ పదవీ ప్రమాణ స్వీకార మహోత్సవం

**ప్రజాపక్షం/భువనగిరిరూరల్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆర్యవైశ్య మహాసభ పదవీ ప్రమాణ స్వీకార మహోత్సవం భువనగిరి మండలంలోని సురేంద్రపురి వాసవి సత్రంలో జరిగింది. అధ్యక్షులుగా మల్లగారి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా బెజగం సంతోష్ కుమార్, కోశాధికారిగా నోముల నవీన్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా గౌరిశెట్టి అశోక్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, అమరవాది లక్ష్మీ నారాయణ, తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు ఇరుకుల రామకృష్ణ పాల్గొన్నారు.



# ఫీల్డ్ అసిస్టెంట్‌పై విచారణ

**ప్రజాపక్షం/గుండాల :** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల పరిధిలోని బ్రహ్మణపల్లి గ్రామంలోని ఫీల్డ్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న మేడే ఐలయ్య ఉపాధి హామీ పని చేపిస్తూ పక్క మండలంలోని ఆత్మకూరు(ఎం) పోలీస్‌స్టేషన్లో పంచాయతీ పెద్దగా వ్యవహరించి దస్తూరి రాసి పంచాయతీలు చేస్తున్నాడని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థకు ఫిర్యాదు చేయడం జరిగింది. సోమవారం గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో ఇట్టి విషయమై చర్చకు రాగా అడిషనల్ డిఆర్డిఏ అధికారి సురేష్ ఫీల్డ్ అసిస్టెంట్ ఐలయ్యను విచారణ చేయగా తనకేమీ తెలియదని చెప్పారని అనంతరం అడిషనల్ డిఆర్డిఏ అధికారి సురేష్ మాట్లాడుతూ ఫిర్యాదులో తెలిపిన విధంగా గతంలో కూడా ఐలయ్యపై సస్పెన్షన్ ఉందని, 8లక్షల రూపాయలు ఉపాధి హామీ పథకంలో అవకతవకలు జరిగాయని ఫిర్యాదు చేయడంతో విచారణ చేపట్టామని అందులో భాగంగానే పోలీస్‌స్టేషన్‌లో దస్తూరి రాసిన మాట నిజమేనని ఒప్పుకున్నట్లు తెలిపారు.



2013/15మధ్య కాలంలో జరిగిన అవకతవకలను పరిశీలించిన తర్వాత పూర్తి వివరాలు తెలియజేస్తామని తెలిపారు. ఇట్టి విషయమై సంబంధిత అధికారులకు, కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. అనంతరం గ్రామంలోని నర్సరీలను పరిశీలించి 8500 మొక్కలు నాటగా 1500 మొక్కలు మాత్రమే మిగిలి ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్, పంచాయతీ సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ చెస్ ఛాంపియన్‌షిప్ 2024 పోటీల్లో స్పందన

**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం:** ఒమన్ దేశంలోని ఇండియన్ స్కూల్ సోహార్‌లో విద్యాభ్యాసం చేస్తున్న సంస్థాన్ నారాయణపురం గ్రామానికి చెందిన సూరపల్లి స్పందన పంజాబ్ రాష్ట్రం జలంధర్లో నిర్వహిస్తున్న సిబిఎస్ఈ నేషనల్ చెస్ ఛాంపియన్షిప్ 2024 పోటీలలో పాల్గొన్నారు. ఈమె తల్లిదండ్రులు సూరపల్లి ధనుంజయ్, చందనలు ఒమన్ దేశంలో ఉపాధి పొందుతూ అక్కడే సోహార్ పట్టణంలో నివసిస్తున్నారు. వీరి కుమార్తె స్పందన అక్కడి ఇండియన్ స్కూల్లో 11వ తరగతి చదువుతుంది. ఏటా సీబీఎస్ఈ నేషనల్ చెస్ ఛాంపియన్షిప్ పోటీలు నిర్వహిస్తుంటారు. ఈ ఏడు క్లస్టర్ స్థాయి ఛాంపియన్షిప్ పోటీలు ఒమన్ రాజధాని మస్కట్‌లో జరిగాయి. ఆ పోటీల్లో క్రీడా ప్రతిభ కనబరిచి ఇండియన్ స్కూల్ సోహార్ జట్టు జాతీయస్థాయి ఛాంపియన్షిప్ పోటీల్లో పాల్గొనేందుకు ఎంపికైంది.




ఈ పోటీలు పంజాబ్ రాష్ట్రం జలంధర్లోని లా బ్లసూమ్ స్కూల్లో ఈనెల 25 నుంచి 28 వరకు నిర్వహించారు. ఈ పోటీల్లో సంస్థాన్ నారాయణపురానికి చెందిన సూరపల్లి స్పందనతో పాటు ఇండియన్ స్కూల్ సోహార్‌కు చెందిన తమిజ్ తలవం రామర్, ఐశ్వర్య సాజి, హర్షిని గుడ్డేటి, ఉపాధ్యాయురాలు రాధాబిషట్ పాల్గొన్నారు.

## బ్యాంకు రుణాలను సద్వినియోగం చేసుకోవాలి




**ప్రజాపక్షం/బీబీనగర్ :**స్వయం సహాయక సంఘాల్లో ఉన్న ప్రతి మహిళ బ్యాంకు రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థిక అభివృద్ధి సాధించాలని డిఆర్‌డిఓ పిడి నాగిరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో గల మహిళా సమాఖ్య భవనంలో స్వయం సహాయక సంఘాలకు మహిళా శక్తి పథకం ద్వారా మంజూరైన రెండు కోట్ల రూపాయల రుణాలను ఎస్బిఐ బ్యాంకు ద్వారా మంజూరు చేసి పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల కోసం కుటీర పరిశ్రమల ఏర్పాటు కోసం ప్రభుత్వం కోళ్ల పరిశ్రమ, గేదెలు, మదర్ యూనిట్ ఏర్పాటు చేసుకొని అభివృద్ధి సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ చీఫ్ మేనేజర్ ఆడెపు హరినాథ్, బ్రాంచ్ మేనేజర్ కిరణ్ కుమార్, మండల అభివృద్ధి అధికారి వై.శ్రీనివాసరెడ్డి, డిపిఎం ఆనంద్, ఏపిఎం శ్రీనివాస్, సీసీలు మల్లేశం, నర్మదా తదితరులు పాల్గొన్నారు.

# సిఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు

**ప్రజాపక్షం /భువనగిరి:** హైదరాబాద్‌లో ఎన్టీఆర్ గార్డెన్‌లో ఆదివారం అంజన్ కుమార్ యాదవ్ నిర్వహించిన సదర్ సమ్మేళనం కార్యక్రమానికి గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరై సదర్ సమ్మేళనాన్ని అధికారికంగా నిర్వహిస్తామని చెప్పినందుకు యాదవ సంఘం కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు శ్రీకృష్ణ యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు పుట్ట విరేశ్ యాదవ్ తెలిపారు. భువనగిరి పట్టణంలో స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో శ్రీ కృష్ణ యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు పుట్ట విరేశ్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. అలాగే నవంబర్ 9వ భువనగిరి పట్టణంలో శ్రీ కృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సదర్ సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టౌన్ కౌన్సిలర్ వడిచెర్ల కృష్ణ యాదవ్, మాజీ ఎంపీపీ తోటకూర వెంకటేష్ యాదవ్, నరాల



వెంకటస్వామి యాదవ్, నక్కల చిరంజీవి యాదవ్, టౌన్ అధ్యక్షులు మద్రి పాండు యాదవ్, ర్యకల రమేష్ యాదవ్, శ్రీరాం శరత్ యాదవ్, రాజు యాదవ్, గుండెబోయిన నరసింహ యాదవ్, నక్క ఆంజనేయులు యాదవ్ తదితర నాయకులు పాల్గొన్నారు.




## బోధిధర్మ యోగా టీచర్‌కు ప్రథమ బహుమతి

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** పట్టణ కేంద్రంలోని బోధిధర్మ యోగ అండ్ హెల్త్ అసోసియేషన్ యోగ శిక్షకురాలు కొయ్యడ సంధ్యకు ప్రపంచ ఆక్యుపేషనల్ డే సందర్భంగా 3వ రాష్ట్రస్థాయి యోగా పోటీలలో ప్రథమ బహుమతి దక్కింది. ఆమెకు ప్రశంసా పత్రాలను, మెడల్స్ ఇచ్చి సత్కరించారు. ఆదియోగి పరమేశ్వర యోగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్ తార్నాకలో నిర్వహించిన ఈ పోటీలలో రాష్ట్ర నలుమూలల నుంచి 30 నుంచి 35 ఏళ్ల లోపు యోగా టీచర్స్ స్టూడెంట్స్ పాల్గొన్న వారిలో పోచంపల్లి యోగా అసోసియేషన్‌కు ప్రథమ బహుమతి రావడం పట్ల శిష్యులు ఆమెకు అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ యోగా టీచర్స్ కోఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు యోగాచార్య రవి కిషోర్, జనరల్ సెక్రెటరీ సత్య రెడ్డి, ఆది యోగి పరమేశ్వర యోగ ఫౌండేషన్ చైర్మన్ సిద్ధిరాములు పాల్గొన్నారు.

## అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ వద్ద అఖిలపక్షాల ధర్నా



**ప్రజాపక్షం/ రామన్నపేట:** అదాని అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ రామన్నపేటలో నిర్మించవద్దంటూ బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో రామన్నపేట సుభాష్ సెంటర్‌లో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పల్లగొర్ల మోదిరాందేవ్, ధర్మసమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ నల్ల నరేందర్, బీజేవైఎం నాయకులు అక్కినపల్లి సైదులు, బీసీ యువజన సంగం జిల్లా కన్వీనర్ ఎడ్ల మహాలింగంయాదవ్, మాదం లింగస్వామి, డీఎస్పీ మండల అధ్యక్షుడు అశోక్, నకిరేకంటి నరేందర్, బర్ల దిలీప్, మేడి మల్లేష్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామన్నపేటలో సిమెంట్‌కు సంబంధించిన ఎలాంటి ముడిసరుకు దొరకదు అయినా ఇక్కడ పరిశ్రమ నిర్మించాల్సిన అవసరం ఏముందని అన్నారు. సమావేశంలో మహేష్, మంజుల, రమాదేవి, ఉదయ్, విష్ణు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యలపై పోరాడే వారికే అవకాశం ఇవ్వాలి

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** విద్యారంగ సమస్యలపై అవగాహన ఉండి నీతి, నిజాయితీ,నిబద్ధతతో ఉపాధ్యాయుల పక్షాన నిరంతరం పోరాడే తనకు మరొకసారి అవకాశం ఇచ్చి గెలిపించాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి కోరారు. సోమవారం మండల పరిధిలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, క్యాంపు ఉన్నత పాఠశాల, మైనార్టీ గురుకుల పాఠశాలలలో ఉపాధ్యాయులను కలిసి మొదటి ప్రాధాన్యత ఓటును తనకు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి అనిల్ కుమార్, సీనియర్ నాయకులు బీరెల్లి శ్రీనివాసరెడ్డి, జిల్లా కార్యదర్శి దామోదర్, మండల బాధ్యులు రామకృష్ణ, వెంకటేశ్వర్లు, లక్ష్మీ కాంత్, ప్రభాకర్‌రెడ్డి, చిక్కుళ్ళ గోవింద్, శ్రీనివాస రెడ్డి , సైదులు పాల్గొన్నారు.

